ఓటమి భయంతోనే ఆందోళన

- విజయుడికే విజయం దక్కుతుంది
- విలేకరులతో బాలకృష్ణారెడ్డి

అలంపూర్, నవంబర్13 : ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతోనే లేని పోని ఆధారంలేని కారణాలతో బీఆర్ఎస్ అభ్యర్థికి సరైన పత్రాలు లేవని అధికారులతో వాగ్వివాదానికి దిగడం, ప్రభుత్వ వాహనాన్ని అడ్డుకోవడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొట్టం బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం బీఎస్పీ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు సరైన అవగాహన లేక ఆర్వోపై లేని పోని ఆరోపణలు చేయడం చాలా బాధకరమన్నారు. నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు చేస్తున్న ప్రచారం, ప్రజల్లో బీఆర్ఎస్‌కు లభిస్తున్న ఆదరణ ఓర్వలేక ఓటమి భయంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తూ మీడియాకెక్కడం పరిపాటైందన్నారు. రిజర్వేషన్ నియోజకవర్గంలో ఇతర పార్టీల దళితులు మరో దళిత బడుగు బలహీల పేద వర్గానికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎదుగుదలను ఓర్వలేక ఆధారాల్లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎన్నికల యుద్ధంలో గెలువలేక మీడియాల్లో హైప్ కోసం ప్రతిపక్ష పార్టీలు ఆరాటపడుతున్నాయని ఆరోపించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజన్న మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులు అవగాహన లేక పూర్తి సమాచారం తెలుసుకోక ముందే బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ పత్రాలు చెల్లవని వారంతకు వారే ప్రకటించడం విడ్డూరమన్నారు. ఫైనల్‌గా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిర్ణయమే అమలు అవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు రఘురెడ్డి, రాఘవేంద్రరెడ్డి, రుక్కు, జహంగీర్ బాషా, వెంకట్రాముడు, మధుకుమార్, నాగన్న, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో అమావాస్య పూజలు

స్వామివారి దర్శనం కోసం వేచిఉన్న భక్తులు

ధరూరు, నవంబర్ 13 : పెద్ద చింతరేవులలో ఆంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు బారులుతీరారు. సోమవారం అమావాస్య కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా స్వామి వారి సన్నిదికి చేరుకుని దర్శించుకున్నారు. అలాగే రైతులు తమ వ్యవసాయ యంత్ర పరికరాలకు, ట్రాక్టర్స్‌కు, ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారి మహాత్యం వివరించి తీర్థ ప్రసాధాలను అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో చక్రపాణి జోషి, ధర్మకర్త గిరిపాదరావు పాల్గొన్నారు.

గట్టులో...

గట్టు, నవంబర్ 13 : దీపావళి అమావాస్య సందర్భంగా వివిధ ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు. మండల కేంద్రంలో గండి ఆంజనేయస్వామి ఆలయంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. గట్టుకు చెందిన భీంరెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాచర్లలోని చెన్నకేశవస్వామి ఆలయాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

జూరాలకు స్వల్పంగా పెరిగిన వరద

ధరూరు, నవంబర్ 13 : జూరాల ప్రాజెక్ట్‌కు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. ఇన్‌ఫ్లో 3,800 క్యూసెక్కులు వస్తుండగా, భీమా లిఫ్ట్–2కు 750 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1,140 క్యూసెక్కులు, కుడి కాలువకు 731 క్యూసెక్కులు, ఆర్డీస్ లింక్ కెనాల్‌కు 300 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 850 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 7.740 టిఎంసీలకు ప్రస్తుతం 4.033 టీఎంసీల నీటిమట్టం ప్రాజెక్ట్‌లో నిల్వ వుంది.

ఓటుహక్కుపై అవగాహన..

మల్దకల్, నవంబర్ 13 : సాధరణ ఎన్నికల్లో భాగంగా ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరిస్తూ తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆధ్వర్యంలో మండలంలోని ఎల్కూర్ గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కేశవులు పాల్గొన్నారు.

కరాటే కిట్లు పంపిణీ

వడ్డేపల్లి, నవంబర్ 13 : శాంతినగర్‌లో సోమవారం వాసవీక్లబ్ మండల అధ్యక్షుడు సప్తగిరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్లబ్ గవర్నర్ వెంకటేశ్ చేతుల మీదుగా విద్యార్థులకు కరాటే కిట్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతినగర్ క్లబ్ తరపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు గర్వపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో విజయ్, రమేశ్, సత్యం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరుల కల్యాణం

కేటీదొడ్డి, నవంబర్ 13 : పాగుంట లక్ష్మీవేంకటేశ్వరస్వామికి వైభవంగా కళ్యాణం నిర్వహించారు. సోమవారం దీపావళి అమావాస్య కావడంతో అంగరంగ వైభవంగా కల్యాణోత్సవాన్ని జరిపారు. సర్పంచు ఆంజనేయులు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సోమవారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పురేందర్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైఎస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, నాయకులు చక్రధర్‌రావు, గోపి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న బండ్లజ్యోతి

వైభవంగా కార్తీక దీపోత్సవ ప్రారంభం..

మల్దకల్, నవంబర్ 13 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూవ లక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో మహాశివుడు ఆలయంలో అర్చకులు మధుసూదన్‌చారి, రమేశ్‌చారి, శశాంకదాస్ ఆధ్వర్యంలో ఆదివారం సంప్రోక్షణ కార్యక్రమాలతో పాటు ప్రత్యేక హోమం, కేదారేశ్వరి వ్రతాన్ని నిర్వహించారు. వ్రతంలో ఆరవిందరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కార్తీక మాసం పురస్కరించుకొని రాత్రి ఆలయంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఈవో సత్యచంద్రారెడ్డిలు చేతుల మీదుగా దీపాలను వెలిగించి ఎంతో వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం బిందెసేవా, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ ఆవరణలో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దీరేంద్రదాస్, రవిచారి, ప్రసన్నచారి, బాబురావు, నాగరాజాచారి, చంద్రశేఖర్ రెడ్డి ,మెడికల్ రాజు, ఆలయసిబ్బందితో పాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు.

మల్దకల్ ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు

అమవాస్య పూజలు..

ఆదిశిలా క్షేత్రంలో సోమవారం అమవాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే అలయంలో అర్చకుల అధ్వర్యంలో బిందెసేవా, ప్రత్యేక పూజుల నిర్వహించారు. ఆలాగే ఆలయ ఆవరణలో ప్రముఖ హరికథ భాగావాతర్ ఆంజనేయులు అధ్వర్యంలో విరాటపర్వం కథను ఆలపించారు. తబల బండలయ్య వ్యవరించారు. వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

పంచాయతీ కార్యదర్శిపై దాడికి యత్నం

వడ్డేపల్లి, నవంబర్ 13 : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వివాహ ధృవపత్రం ఇవ్వాలంటూ పంచాయతీ కార్యదర్శిపై దాడి యత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై నరేశ్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రామాపురం పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్న గ్రామంలో విధులు నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన చిన్న ఆంజనేయులు 10వ తేది ఉదయం వచ్చి తనకు వివాహ ధృవ పత్రం ఇవ్వాలని కోరాడు. విచారణ చేపట్టిన తర్వాత ఇస్తానని పంచాయతీ కార్యదర్శి బదులిచ్చాడు. నేను చెప్పినట్టు ఇవ్వమంటే మళ్ళీ విచారణ చేస్తానంటావా అని దుర్భాషడుతూ చొక్కా పట్టుకొని దాడికి ప్రయత్నించి విధులకు ఆటంకం కలిగించాడు. దాడికి యత్నించిన వ్యక్తిపై పంచాయతీ కార్యదర్శి శాంతినగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై నరేశ్ కేసును నమోదు చేసుకొని విచారణ చేపట్టాడు.

ఇద్దరిపై దాడి.. కేసు నమోదు

ఉండవెల్లి, నవంబర్ 13 : వేరు వేరు ఘటనలో ఇద్దరిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కంచుపాడు గ్రామానికి చెందిన వడ్డేమాను నాగేశ్వరరెడ్డి నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిలో ఉల్లిపంటను సాగు చేస్తున్నాడు. ఉల్లి పంటకు కరెంట్ మోటరు ద్వార నీరు అందిస్తుండగా తమ్ముడు ఆంజనేయరెడ్డి తీవ్ర పదజాలంతో దాడి చేశాడు. తీవ్ర గాయాలు కావడంతో నాగేశ్వరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అలంపూర్ చౌరస్తాలోని ఆదివారం రాత్రి 10:30 గంటలకు ఎస్ఆర్ఎస్ దాబా యజమాని మహ్మద్ సుభాన్, యాసిర్‌బాషాపై తక్కశిల గ్రామానికి చెందిన రవి నలుగురితో కలిసి దాడి చేయడంతో తీవ్రగాయాల య్యాయి. మహ్మద్‌సుభాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కడుపునొప్పి భరించలేక వ్యక్తి అత్మహత్య

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 13 : కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కోదండాపూర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై కృష్ణదేవ కథనం మేరకు మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన బోయగోవిందు(57) వ్యవసాయం వృత్తి చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. గత కొన్నేండ్లుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. శనివారం రోజు ఉదయం ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుల మందును తాగాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు కర్నూల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. గోవింద్ భార్య అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ రామకృష్ణ (గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇంట్లలో పండ్లులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లను 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved

Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. ప్లాట్ రిజి॥. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794